క్లుప్తంగా

ఆధ్యాత్మిక సాధనతో ఉన్నత జీవనం



పెద్దవంగర: ఆధ్యాత్మిక సాధన ఉన్నత జీవనానికి మార్గదర్శకమని పాలకుర్తి దేవస్థాన చైర్మన్ రామచంద్రయ్య శర్మ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అన్నారు. మే 14న హనుమాన్ జయంతిని పురస్కరించుకొని తొర్రూరు డివిజన్ కేంద్రంలో విశ్వహిందు పరిషత్, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో హనుమాన్ శోభయాత్ర ఆహ్వాన పత్రాలను ఆదివారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీనివాస్, శోభాయాత్ర కన్వీనర్, కోకన్వీనర్‌లు కొల్లూల శంకర్, గుజరాతి శివకుమార్, రాములు గౌడ్, శ్రీరాం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

హక్కుల సాధనకు కృషి చేయాలి

పెద్దవంగర: ఎరుకల హక్కుల సాధనకు ఐక్యంగా అందరూ కృషి చేయాలని రాష్ట్ర ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు పేరం వీరస్వామి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎరకల సంఘం ముఖ్య కార్యకర్తలతో మండల ప్రధాన కార్యదర్శి మాదగాని వెంకన్న అధ్యక్షతన సమావేశం చేపట్టారు. సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా మహిళ అధ్యక్షురాలు నడిగడ్డ శైలజ, నాయకులు సంపత్, నరేష్, శ్రీనివాస్, వెంకన్న, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కమిటీ ఎన్నిక

తొర్రూరు: జై భారత్ ఎస్సీ పోరాట వేదిక నూతన కమిటీని ఆదివారం డివిజన్ కేంద్రంలో ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా వెలిశాల శ్యామ్, ప్రధాన కార్యదర్శిగా పంతం విజేందర్, ఉపాధ్యక్షులుగా నంది అనిల్, వందుల మధు, కార్యదర్శులుగా యనమల అనిల్, బందు వెంకన్నలు ఎన్నికయ్యారు. బీసీ పోరాట వేదిక జిల్లా అధ్యక్షుడిగా గొల్లపల్లి అశోక్, ప్రధాన కార్యదర్శిగా జానీ పాషా, ఉపాధ్యక్షులుగా రామగిరి ఉపేందర్, కార్యదర్శులుగా జాటోతు సురేందర్, ఉపాధ్యక్షులుగా గుర్రాల రంజిత్, రామగిరి సతీష్‌లు నియమితులయ్యారు. ఎస్టీ పోరాట వేదిక జిల్లా అధ్యక్షుడిగా పి. బాలాజీ, ప్రధాన కార్యదర్శిగా జాటోతు సురేందర్, ఉపాధ్యక్షులుగా భిక్షునాయక్, జాటోతు రమేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

సమాజ చైతన్య వారధి శ్రీశ్రీ



మహబూబాబాద్: శ్రీశ్రీ (శ్రీరంగం శ్రీనివాస్) సమాజ చైతన్య వారధి అని శుభోదయం సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ అధ్యక్షుడు సంకెపల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. స్థానిక బ్యాంక్‌కాలనీలో సంస్థ కార్యాలయంలో ఆదివారం శ్రీశ్రీ జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అమ్మ దీవెన చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సంకెపల్లి కీర్తనారెడ్డి, కవులు లక్ష్మీకాంతరావు, పాపయ్య, నర్సయ్య, వీరస్వామి పాల్గొన్నారు.

దంతాలపల్లి: శ్రీశ్రీ జయంతి వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీశ్రీ కళావేదిక జిల్లా విభాగం ఉపాధ్యక్షుడు చిర్ర సతీష్, ఏఎస్సై గోపిచంద్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

దంతాలపల్లి: ఎర్రజెండాలు ఎగురవేసి కార్మిక, కర్షక శక్తి చాటాలని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్‌రెడ్డి పిలుపు ఇచ్చారు. మండల కేంద్రంలో ఆదివారం ఆయన మాట్లాడారు. అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు జిల్లా కార్యవర్గ సభ్యులు పోగుల శ్రీనువాస్ గౌడ్, సోమారపు కృష్ణ, సారయ్య, మురళి, జనార్దన్ చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

నేడు బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

తొర్రూరు రూరల్: మండలంలోని చెర్లపాలెం, చీకటాయపాలెం, గోపాలగిరి, అరిపిరాల, వెంకటాపురం, కర్కాల గ్రామాల్లో సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాలను నిర్వహిస్తున్న మండల పార్టీ అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, ఆత్మీయ సమ్మేళన ఇన్‌చార్జ్, రైతు మండల కోఆర్డినేటర్ అనుమాండ్ల దేవేందర్‌రెడ్డి ఆదివారం తెలిపారు.

హెచ్ఎంకు గవర్నర్ ప్రశంస

కేసముద్రం: హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో ఆదివారం జరిగిన 100వ మన్‌కీ బాత్ కార్యక్రమానికి హాజరైన మండలంలోని నర్సింహుల గూడెం ప్రాథమిక పాఠశాల హెచ్ఎం కొడిపాక రమేష్‌ను గవర్నర్ తమిళిసై ప్రశంసపత్రం అందజేసి అభినందించారు. వారం క్రితమే రమేష్‌కు ఆహ్వానం అందగా ఈ మేరకు ఆయన హాజరయ్యారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

బయ్యారం: బయ్యారంలోని ఉన్నత పాఠశాలలో 1991–92 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. 30సంవత్సరాల తరువాత ఒకేచోట కలుసుకోవటంతో వారి ఆనందానికి అవధులు లేకుండాపోయాయి. అనంతరం గురువులను సన్మానించారు. కార్యక్రమంలో గురువులు వెంకట్‌రెడ్డి, ప్రభాకర్‌రావు, నారాయణ, హనుమంతరావు, సాంబశివరావు, పుల్లయ్య, పూర్వ విద్యార్థులు గణేష్, గిరిబాబు, అరుణ్‌కుమార్, సైదులు, భాస్కర్, వేణు, తదితరులు పాల్గొన్నారు.

కురవి: మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో 1997–98 సంవత్సరంలో ఎస్సెస్సీ చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం 25 ఏళ్ల తరువాత ఒకే వేదికపై కలుసుకున్నారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమంలో గురువులు జలజ, వీరయ్య, వెంకటరమణ, నారాయణ, శ్రీరాములు, జనార్దన్, వెంకటయ్య, దైవాదినం, లింగమూర్తి, రవిప్రసాద్, సత్యనారాయణ, బుక్క నాగరాజు, జానకీరాములు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

దోర్నకల్: దోర్నకల్ జెడ్పీహెచ్ఎస్‌లో ఆదివారం 2002–03 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.

పెరుమాళ్లసంకీస జెడ్పీహెచ్ఎస్‌లో 2001–02 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరిగింది. ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.

కేసముద్రం: మండల కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో కేసముద్రం విలేజ్ జెడ్పీఎస్ఎస్‌కి చెందిన 2006–07 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు ఆదివారం ఒకే చోట కలుసుకున్నారు. ఈమేరకు అప్పటి గురువులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎం కొత్త జగన్‌మోహన్‌రెడ్డి, ఉపాధ్యాయులు లక్ష్మయ్య, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

తొర్రూరు: డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2001–02 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో సాయికృష్ణ, రమేష్, సోమేశ్వరి, ఇందిర, వీరన్న, కుమారస్వామి, వినయ్, రమేష్, నరేష్, కృష్ణ, మురళి పాల్గొన్నారు.

మహబూబాబాద్ అర్బన్: మానుకోట జిల్లా కేంద్రంలోని కంకరబోడు జెడ్పీ హైస్కూల్‌లో 1993–94 పదోవ తరగతి బ్యాచ్ చెందిన విద్యార్థులు ఆటాపాటలతో అలరించారు. 29 సంవత్సరాల క్రితం చదువుకున్న ఆ నాటి మధురానుభూతులను నెమరు వేసుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శీలం నారాయణ, గుళ్లపల్లి సత్యనారాయణ, వీరస్వామి, పూర్వ విద్యార్థులు శివప్రసాద్, దానరి శేఖర్, సంపత్, శ్రీనివాస్, మధుకర్, నరేందర్, గుండెల రాజు, సుధాకర్, రఘు,మచ్చ వెంకన్న, రఫత్ సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

దంతాలపల్లి: మండలకేంద్రంలో జిల్లా ప్రజాపరిషత్ సెకండరీ పాఠశాలలో 1994–95 సంవత్సరం పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఉపాధ్యాయులు పాము మల్లయ్య, విజయకుమార్, లలిత, రామయ్య, పూర్వ విద్యార్థులు యాకంతం, యాకయ్య, మోహన్‌పాషా, మహిపాల్ రెడ్డి, ఉమేష్‌రెడ్డి బట్టునాయక్ పాల్గొన్నారు.



కురవి: పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో 1997-98 బ్యాచ్ విద్యార్థులు



కేసముద్రంలో..



మహబూబాబాద్ అర్బన్: కంకరబోడు జెడ్పీ హైస్కూల్‌లో..




దోర్నకల్: పెరుమాళ్ల సంకీస జెడ్పీహెచ్ఎస్‌లో..



బయ్యారం: గురువులతో పూర్వ విద్యార్థులు



తొర్రూరులో ..



దంతాలపల్లిలో..

కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి

పెద్దవంగర: బీఆర్ఎస్ బలోపేతానికి ప్రతి కార్యకర్త, యూత్ నాయకులు సైనికుల్లా పని చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మండల యూత్ అధ్యక్షుడు కాసాని హరీశ్ ఆధ్వర్యంలో యూత్, సోషల్ మీడియా నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మే 2న పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో యూత్, సోషల్ మీడియా నాయకులతో విస్తృత స్థాయి సమావేశం ఉంటుందని ఈ సమావేశానికి మండలంలోని యూత్, సోషల్ మీడియా నాయకులు హాజరు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్, శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ మైలపాక అనిల్, పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

కురవి: మే7వ తేదీన హైదరాబాద్‌లో బీఎస్పీ ఆధ్వర్యంలో జరగబోయే భరోసా బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు తగరం నాగన్న పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో సంఘం మండల అధ్యక్షుడు మేడి రాములు అధ్యక్షతన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఐతం ఉపేందర్, సువర్ణ, మమత, సీతారాంనాయక్, ఉమ, సత్తమ్మ, వెంకటమ్మ, సుజాత పాల్గొన్నారు.

రూ.5లక్షల విరాళం

కేసముద్రం: మండలంలోని కోమటిపల్లి గ్రామస్తులు బొడ్రాయి పున: ప్రతిష్ఠాపన ఆహ్వాన పత్రికను ఆదివారం హైదరాబాద్‌లో ఎంపీ వద్దిరాజు రవిచంద్రను కలిసి అందజేశారు. ఈ మేరకు ఆయన రూ.5లక్షల విరాళాన్ని ఆయన ప్రకటించారు. కార్యక్రమంలో సర్పంచ్ నీలం యాకయ్య, మద్దెల బిక్షపతి, రామచంద్రు, యాకమూర్తి పాల్గొన్నారు.

ఆత్మస్థైర్యాన్నిస్తున్న 'మన్ కీ బాత్'

మహబూబాబాద్ అర్బన్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతినెలా ప్రజలతో మన్ కీ బాత్ పేరుతో రేడియోలో, టీవీలో జరిపే సంభాషణల్లో మనకు ఆత్మస్థైర్యాన్ని, స్ఫూర్తిని అందిస్తుందని బీజేపీ జిల్లా అధ్యక్షులు ఒద్దిరాజ్ రామచందర్ రావు అన్నారు. మన్ కీ బాత్ 100వ ఎపిసోడ్‌లో భాగంగా మానుకోట బీజేపీ పట్టణ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో మన్ కీ బాత్ ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లభ వెంకటేశ్వర్లు, జిల్లా కోశాధికారి కాచువల్ శ్యామ్ సుందర్ శర్మ, సీనియర్ నాయకులు కొండపల్లి పాపారావు, యువమోర్చా జిల్లా అధ్యక్షులు సిరికొండ సంపత్, పట్టణ ప్రధాన కార్యదర్శి పల్లె సందీప్, ఉపాధ్యక్షులు మల్లం యశ్వంత్, జెల్లి ప్రశాంత్, కార్యదర్శి శ్రీనివాస్, గిరిజన మోర్చా పట్టణ అధ్యక్షుడు నరేష్ నాయక్, దళిత మోర్చా పట్టణ అధ్యక్షుడు శ్యామ్ పాల్గొన్నారు.

మహబూబాబాద్ రూరల్: మన్ కీ బాత్ కార్యక్రమాన్ని మండలంలోని అమనగల్ గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షుడు పసుపులేటి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో వీక్షించారు. కార్యక్రమంలో సుధీర్, యాకన్న, సంతోష్, రామ్మూర్తి పాల్గొన్నారు.

తొర్రూరు: సామాన్యుల హృదయ స్పందనలను తెలుసుకునేందుకు దేశ ప్రధాని పాల్గొంటున్న మన్‌కీ బాత్ గొప్ప కార్యక్రమం అని బీజేపీ రాష్ట్ర నాయకులు పెదగాని సోమయ్య అన్నారు. మన్‌కీ బాత్ 100 ఎపిసోడ్స్ పూర్తి చేసుకున్న సందర్భంగా బాణాసంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో బీజేపీ అర్బన్ అధ్యక్షుడు పల్లె కుమార్, నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా కార్యదర్శి పరుపాటి రామ్మోహన్‌రెడ్డి, రూరల్ మండల అధ్యక్షుడు బొచ్చు సురేష్, నాయకులు మధుసూదన్‌రెడ్డి, రాజ్‌కుమార్, నవీన్ పాల్గొన్నారు.



మహబూబాబాద్ అర్బన్: మన్ కీ బాత్ వీక్షిస్తున్న నాయకులు

మహిమాన్వితుడు వీరబ్రహ్మేంద్రస్వామి

పెద్దవంగర: ప్రజలందరిని సన్మార్గంలో నడవమని బోధించిన మహిమాన్వితుడు పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామియని సర్పంచ్ వెనుకదాసుల లక్ష్మి రామచంద్రయ్య శర్మ, విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు తంగెళ్లపెల్లి మల్లికార్జునచారి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని విశ్వబ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షుడు బోగోజు భద్రయ్య చారి ఆధ్వర్యంలో బ్రహ్మంగారి ఆరాధన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం గ్రామ అధ్యక్షుడు ఆచారి, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు సోమాచారి, కాంతాచారి, సోమలింగా చారి పాల్గొన్నారు.

చిన్నగూడూరు: కాలజ్ఞాని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 330వ ఆరాధన ఉత్సవాలు ఆదివారం మండల కేంద్రంలో విశ్వసంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో విశ్వసంఘం అధ్యక్షులు వెంకటేశ్వర్లు, విశ్వబ్రహ్మ సంఘీయులు పత్తిపాక చంద్రయ్య, వీరనారాయణ, విశ్వనాథం, వెంకటాచారి, రాము పాల్గొన్నారు.



పెద్దవంగరలో బ్రహ్మంగారి ఆరాధన వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ లక్ష్మి

కేసముద్రం: కేసముద్రం, ఇనుగుర్తి మండల కేంద్రాలతోపాటు కేసముద్రం విలేజ్, అమీనాపురం గ్రామాల్లో వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

తొర్రూరు: వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవాలు పట్టణంలోని పాటిమీది ఆలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ అర్చక, పురోహిత సంఘం జిల్లా అధ్యక్షుడు విశ్వప్రకాశాచార్యులు పాల్గొన్నారు.



చిన్నగూడూరు: ఉత్సవాల్లో పాల్గొన్న విశ్వబ్రాహ్మణులు



కేసముద్రంలో..

బీటీ రోడ్డు పనులు ప్రారంభం

కేసముద్రం: మండలంలోని రంగాపురం గ్రామం నుంచి రాజీవ్‌నగర్ తండా వరకు చేపట్టనున్న బీటీ రోడ్డు పనులను ఎంపీపీ ఓలం చంద్రమోహన్ ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు మాదారపు సత్యనారాయణరావు, ఎంపీటీసీ బాలునాయక్, సొసైటీ డైరెక్టర్ కొండ్రెడ్డి రవీందర్‌రెడ్డి, రవినాయక్, గుగులోత్ వీరునాయక్, నవీన్‌రావు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం సందర్శన

దంతాలపల్లి: దళారులను మించిన దగా రైతు కొనుగోలు కేంద్రాలు మారాయని ఏఐకేఎంఎస్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మండల వెంకన్న అన్నారు. మండలంలోని ఆదివారం వివిధ గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలించారు. కేంద్రాలలో అకాల వర్షాలకు ధాన్యం తడిసిన ప్రభుత్వం పట్టించుకోకపోవడం దురదృష్టకరం అన్నారు. కార్యక్రమంలో నాయకులు తొర్రూరు డివిజన్ కమిటి అధ్యక్షులు ఊడుగుల లింగన్న, చిర్ర యాకయ్య, లింగయ్య పాషా పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



మరిపెడ రూరల్: కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న వైస్ చైర్మన్ రవి

మరిపెడ రూరల్: ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ రాంపెల్లి రవి అన్నారు. మండలం రాంపురం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక ఎంపీటీసీ కొమ్ము నరేష్‌తో కలిసి వైస్ చైర్మన్ రాంపెల్లి రవి ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బందు పరశురాములు, నాయకులు చంద్రశేఖర్, వెంకన్న, జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి పెద్దపీట

దోర్నకల్: సీఎం కేసీఆర్ రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని జెడ్పీటీసీ సభ్యురాలు పాడిశెట్టి కమలారామనాథం తెలిపారు. మండలంలోని పెరుమాళ్లసంకీస గ్రామంలో మన్నెగూడెం పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ దరంసోత్ బాలునాయక్, వైస్ ఎంపీపీ వెంకటరెడ్డి, సర్పంచ్ లక్ష్మి, పీఏసీఎస్ సభ్యులు రామారావు, సీఈఓ సతీష్ పాల్గొన్నారు.

అక్రమ దందాలకు పాల్పడితే శిక్షలు

గూడూరు: అక్రమ వ్యాపారాలకు, దందాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలతో పాటు శిక్షలు తప్పవని ఎస్సై రాణాప్రతాప్ హెచ్చరించారు. మండలంలోని ఎర్రకుంటతండా శివారు ఫారెస్టులో ఆదివారం నాటు సారా తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించారు. 1000 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు, 8 లీటర్ల గుడుంబా సీజ్ చేశామని, ఎర్రకుంటతండాకు చెందిన బోడ సురేష్ నిందితుడిగా గుర్తించి అతనిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. హెచ్‌సీ పగడయ్య, కానిస్టేబుళ్లు అనిల్, ఐలయ్య, సుధాకర్, కుమార్ పాల్గొన్నారు.

బెల్లం, పటిక పట్టివేత

గార్ల: మండలంలోని సీతంపేటకు చెందిన గుగులోత్ రాందాస్ మామిడితోటలో నిల్వ ఉంచిన బెల్లం, పటికను ఆదివారం పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై వెంకన్న తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రాందాస్ తన మామిడితోటలో మూడు క్వింటాళ్ల నల్లబెల్లంతోపాటు 50 కేజీల పటికను దాచి ఉంచగా దాడులు చేసి స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. పట్టుబడిన బెల్లం, పటికపై కేసు నమోదు చేశామన్నారు.



గూడూరు: నాటుసారా కేంద్రంపై దాడి చేస్తున్న పోలీసులు


కబడ్డీ ఆడుతూ నిరసన

గార్ల: ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని పంచాయతీ కార్యదర్శులు ఆదివారం గార్లలో కబడ్డీ ఆడి వినూత్న నిరసన తెలిపారు. దీక్షలో మండలంలోని 19 జేపీఎస్‌లు నిరసన తెలిపారు.

కేసముద్రం: రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో జేపీఎస్‌లు ఆదివారం కబడ్డీ ఆట ఆడి తమ నిరసన వ్యక్తం చేశారు. కార్యదర్శులు సుమంత్, శ్రీకాంత్, శిరీష పాల్గొన్నారు.

కురవి: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నిరవధిక దీక్షకు బీఎస్పీ నాయకులు తగరం నాగన్న, మేడిరాములు, ఐతం ఉపేందర్‌లు సంఘీభావం తెలిపారు.

గూడూరు: మండల పరిషత్ కార్యాలయం ఎదుట రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ సమ్మె చేపట్టిన జేపీఎస్‌లు 3వ రోజు ఆదివారం ఆటలాడుతూ నిరసన వ్యక్తం చేశారు. గ్రామాభివృద్ధిలో విధులు చేయాల్సిన తాము ఆటలాడుకోవాల్సి వస్తుందని ఆందోళన చెందారు.



గార్ల: కబడ్డీ ఆడుతున్న జేపీఎస్‌లు

వైభవంగా శ్రీవాసవీమాత జయంతి



మహబూబాబాద్ రూరల్‌లో..



దోర్నకల్: పూజలో పాల్గొన్న ఆర్యవైశ్యులు



నర్సింహులపేటలో..



తొర్రూరులో..

ఆర్యవైశ్యుల ఇలవేల్పు అయిన శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి జయంతి వేడుకలు ఆదివారం వైభవంగా జరిగాయి. శ్రీ వాసవీ దేవాలయంలో అమ్మవారి ఉత్సవమూర్తిని ఆలయంలో ప్రదక్షిణ గావించి భక్తులచే పాలు, పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు.
- సాక్షి నెట్‌వర్క్

సంక్షిప్త సమాచారం

వీల్‌చైర్ బహూకరణ

మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రానికి చెందిన హోప్‌స్టెప్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యాదాద్రి శ్రీ లక్ష్మీనర్సింహస్వామి పుణ్యక్షేత్రానికి ఆదివారం వీల్‌చైర్ బహూకరించారు. ఫౌండేషన్ అధ్యక్షుడు నాగవెల్లి శ్రీనివాస్, ఫౌండేషన్ సభ్యులు చంద్రగిరి కార్తీక్, కిరణ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

మరిపెడ: మరిపెడ మండలంలో అకాల వర్షం కారణంగా వివిధ పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బానాల రాజన్న ప్రభుత్వాన్ని ఆదివారం కోరారు.

చర్య తీసుకోవాలి

దంతాలపల్లి: ముదిరాజ్‌లను కించపరిచి మాట్లాడిన ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడిపై చర్య తీసుకోవాలని మోపా ముదిరాజ్, ప్రొఫెషనల్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు చిల్లా నిరంజన్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. కులాన్ని కించపరిచిన సహదేవ్ తన మాటలు వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు రామకృష్ణ, దర్గయ్య, పోల్దాస్, యాకయ్య, పాల్గొన్నారు.

డిప్యూటీ జనరల్ సెక్రెటరీగా వీరన్న

మహబూబాబాద్ అర్బన్: తెలంగాణ రాష్ట్ర అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీగా జిల్లా కేంద్రానికి చెందిన తప్పెట్ల వీరన్న నియమిస్తున్నట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సీహెచ్. ఐలయ్య, నిర్మాణ బాధ్యులు రాజు తెలిపారు. ఆదివారం నియామకపత్రం హైదరాబాద్‌లో వీరన్నకు అందజేశారు.

బీఎస్పీ మండల అధ్యక్షుడిగా వినయ్‌బాబు



బయ్యారం: బీఎస్పీ మండల అధ్యక్షుడిగా బయ్యారానికి చెందిన కొత్త వినయ్‌బాబును నియమిస్తూ బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు.

వీఓఏల నిరసన



నెల్లికుదురు: వీఓఏల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీరవెల్లి యాదగిరిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. వీఓఏల దీక్షకు సంఘీభావం తెలిపారు.

గార్ల: సమ్మెలో భాగంగా వీఓఏలు ఆదివారం మండల కేంద్రంలో చెట్ల ఆకులు తిని నిరసన తెలిపారు.

గూడూరు: వీఓఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరవధిక సమ్మె 14వ రోజుకు చేరుకుంది. సంఘం అధ్యక్షురాలు శ్రీలత మాట్లాడుతూ ప్రభుత్వం హామీ ఇచ్చేంత వరకు సమ్మె విరమించేది లేదన్నారు.

బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం

నేటినుంచి వారం రోజులపాటు వేడుకలు



గూడూరు: మండల కేంద్రంలో కాకతీయుల కాలంలో నిర్మితమైన శ్రీలక్ష్మీనారాయణస్వామి దేవాలయం కోరిన కోర్కెలు తీర్చే మహిమ గల ఆలయంగా పేరుగాంచింది. ఈ దేవాలయ ప్రతిష్ఠ కాలం నుంచి ప్రతీ సంవత్సరం వైశాఖ శుద్ధ ఏకాదశి మొదలుకొని బహుళ విదియ వరకు వారం రోజులపాటు బ్రహ్మోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. ఈక్రమంలో వైశాఖ శుద్ధ ఏకాదశి సోమవారం తొలక్కంతో అధ్యయనోత్సవాలు, బ్రహ్మోత్సవ వేడుకలకు ఆలయ చైర్మన్ ఏపూరు శ్యాంసుందర్‌రెడ్డి, నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు.

నీటి సరఫరా ప్రారంభం

గార్ల: వేసవి కాలంలో గార్ల మేజర్ పంచాయతీలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ఫిల్టర్‌బెడ్ నుంచి పైపులైన్ ద్వారా నీటి సరఫరాను ఆదివారం సర్పంచ్ బన్సీలాల్ ప్రారంభించారు. రూ.1.50లక్షలతో పైపులైన్‌ను నిర్మించి నీటి సరఫరాను ప్రారంభించినట్లు పేర్కొన్నారు.